శంభో మహాదేవ

# నవగ్రహ సంచార భాష్యాలు 2018-2019

## జరగబోవు సంఘటనలు - సామాజిక విషయాలు

❖ శ్రీ వేంకటేశ్వర స్వామివారి మహిమలు మరిన్ని చూడబోతున్నాము.
❖ వ్యవసాయం, వ్యాపారం రెండూ చేసుకునే పరిస్థితి లేదు.
❖. దేశ ఆర్థికపరిస్థితి పూర్తిగా దిగజారుతుంది.
❖ హిందువులపై దాడులు చర్చనీయాంశమవుతాయి. దాడులు మరింత ఎక్కువవుతాయి.
❖ చక్రబంధంలో భారతదేశం.
❖ 2019లో జరిగే లోక్‌సభ ఎన్నికల్లో బిజెపి విజయం సాధిస్తుంది.
❖ బంగ్లాదేశ్ వల్ల ఇబ్బందులు తప్పవు.
❖ ఇంటింటికి మద్యం – కలి ప్రభావం.
❖ డేరాబాబాలాంటి దొంగస్వాములను ఎక్కువమంది అభిమానిస్తారు.
❖ ఈ సంవత్సరం దొంగస్వామీజీలకు మరింత గడ్డుకాలం.
❖ చాలామంది చరిత్ర బయటపడుతుంది.
❖ మసకబారనున్న మమతాబెనర్జీ ఇమేజ్.
❖ తెలుగుభాషకు మంచికాలం.
❖ రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో (తెలంగాణ) టి.ఆర్.ఎస్.దే విజయం.
❖ మళ్ళీ శ్రీ కె.సి.ఆర్. గారే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి.
❖ పార్లమెంటు స్థానాల్లో కూడా టి.ఆర్.ఎస్.దే ఆధిక్యం.
❖ కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ పరాజయం.
❖ వివాదాస్పద విషయాల్లో కేంద్రమంత్రులు.
❖ 2020 నుండి కాంగ్రెస్ పార్టీ బలపడుతుంది.
❖ తమిళనాడులో పెత్తనం బి.జె.పి.దే.
❖ కమల్‌హాసన్ పార్టీ కొద్దిగా ప్రజాదరణకు నోచుకుంటుంది.
❖ కేజ్రీవాల్ గ్రహగతులు బాగున్నాయి.
❖ కొన్ని రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపికి చేదు అనుభవాలు.
❖ విరాట్ కోహ్లీ, రోహిత్‌శర్మ, ఉమేష్‌యాదవ్, కులదీప్ యాదవ్, రహనే, శిఖర్‌ధావన్, పూజారా, అశ్విన్ కుమార్, రవీంద్ర జడేజా చక్కగా రాణిస్తారు, గత సంవత్సరం చెప్పిన ఈ జోస్యంలో మార్పులేదు.
❖ రవిశాస్త్రి టీమ్‌కు మంచి ప్రఖ్యాతి.
❖ ఆంధ్రప్రదేశ్‌లో వాతావరణ సమతుల్యత లోపిస్తుంది.
❖ రౌడీయిజానికి, దౌర్జన్యాలకు పునర్జన్మలు.
❖ వ్యవసాయం జూదంగా మారుతుంది.

❖ సక్రమంగా వ్యాపారం చేసేవారికి మంచిరోజులు లేవు.
❖ గవర్నర్‌ల వ్యవస్థకు పరువు పోతుంది.
❖ రక్షణ శాఖ విశేషంగా బలపడుతుంది.
❖ సైనికుల త్యాగాలు తప్పవు.
❖ నవాజ్‌షరీఫ్ జాతకం బాగాలేదని గత సంవత్సరం చెప్పిన జోస్యంలో మార్పులేదు. ఈ సంవత్సరం నవాజ్ షరీఫ్ పరిస్థితి మరింత దరిద్రంగా ఉంది.
❖ అండర్‌వరల్డ్ డాన్‌లకు, తీవ్రవాద, ఉగ్రవాద నాయకులకు ప్రాణసంకటం.
❖ హెలికాప్టర్ లేక విమాన ప్రమాదంలో లేక ఇతరత్ర ప్రయాణాలలో ప్రముఖ వ్యక్తి దుర్మరణం.
❖ అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం జరిగే అవకాశం గ్రహగతుల రీత్య కనిపించడం లేదు. దొంగల సొమ్ము దొరల పాలు.
❖ దాదాపుగా అన్నిరంగాలలో ఆర్థికపరిస్థితి కటకటా.
❖ ఇస్రో మువ్వన్నెల విజయాలు కొనసాగుతాయి. చిన్న చిన్న అపశ్రుతులు జరిగే అవకాశం ఉంది.
❖ భారతసైన్యంపట్ల దేశప్రజలలో అభిమానం పెరుగుతుంది.
❖ ఉత్తరకొరియ పరువుపోతుంది, అమెరికా పరువు కూడా పోతుంది.
❖ డోనాల్డ్‌ట్రంప్ మైండ్‌సెట్ మారుతుంది. మనదేశంపట్ల గౌరవం పెరుగు తుంది.
❖ చైనా అధ్యక్షుడైన జిన్‌పింగ్ అంతటి పరమనీచుడు ముల్లోకాలలో లేడు.
❖ చైనా వస్తువులను బహిష్కరిస్తే కానీ మన దేశానికి మంచిరోజులు ఆరంభం కావు.
❖ అన్నివిధాలుగా పాకిస్థాన్ చరిత్ర పరిసమాప్తం. చైనా వేసే భిక్ష మాత్రమే దిక్కు.
❖ పి.వి. సింధూ రాణిస్తుందని గత రెండు సంవత్సరాల నుండి చెప్పిన జోస్యంలో మార్పు లేదు. ఈ సంవత్సరం కొన్ని చేదు అనుభవాలు ఎదురు కావచ్చు.
❖ క్రికెటర్ సచిన్ టెండుల్కర్‌కు తిరిగి ప్రాధాన్యత పెరుగుతుంది.
❖ బి.సి.సి.ఐ కుళ్ళు రాజకీయాలకు సుప్రీమ్‌కోర్టు మొట్టికాయ.
❖ క్రికెట్‌తో సహా అన్నిరకాల క్రీడలలో భారత్ రాణిస్తుంది.
❖ క్రికెటర్లు యువరాజ్ సింగ్, సురేష్ రైనాలకు కలిసిరాని కాలం.
❖ ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాలలో క్రీడాకారులకు ప్రోత్సాహం.
❖. మాజీమంత్రి చిదంబరం కుటుంబపరిస్థితి ఈ సంవత్సరం పెనం మీద నుండి పొయ్యిలోకి పడ్డట్లు అవుతుంది.
❖ ఉజ్వల భవిష్యత్తు కలిగిన ఓ ప్రజానాయకుడి మరణం.
❖ ప్రవాసభారతీయులకు అష్టకష్టాలు.
❖ సిరియాలో ఆగని హింస.
❖ ఉత్తరఅమెరికా, ఫిలిప్పీన్స్ దీవులకు ప్రకృతివైపరీత్యాలు. తీవ్రమైన తుపాను దాడి, జలబీభత్సం, భూకంపం.
❖ ఇజ్రాయిల్ చేతికి రక్తపుమరకలు (గాస్టిప్).
❖ కుల సమీకరణలు, కుల ఉద్యమాలు ప్రాధాన్యతను సంతరించుకుంటాయి.

- ❖ క్రికెటర్ మహేంద్రసింగ్ ధోనీకి అపఖ్యాతి.
- ❖ కార్పొరేట్ హాస్పటల్స్ దోపిడికి అడ్డుకట్ట వేసే నాథుడే లేడు.
- ❖ కార్పొరేట్ స్కూల్స్, కాలేజీలకు విద్యా వ్యాపారానికి పెద్దల ప్రోత్సాహకాలు.
- ❖ డూప్లికేట్ ఐ.ఎ.ఎస్., ఐ.పి.ఎస్.లు ఎక్కువవుతారు.
- ❖ అరుణాచల్ ప్రదేశ్ వివాదం శృతిమించి రాగాన పడుతుంది.
- ❖ ఈ సంవత్సరం అకాలవర్షాల తాకిడి ఎక్కువ.
- ❖ దక్షిణాఫ్రికా అధినేత జాకబ్‌జుమా గ్రహగతులు బాగాలేవు.
- ❖ చైనాలో భారీభూకంపం.
- ❖ తైవాన్, యువాన్‌లలో కూడా భూకంప ప్రమాదం పొంచి ఉంది.
- ❖ లాలూప్రసాద్ యాదవ్ గ్రహస్థితి ఏమాత్రం బాగాలేదని గత సం॥రం చెప్పిన జోస్యంలో మార్పులేదు.
- ❖ నిర్భయచట్టం ప్రశ్నార్థకం, మహిళలకు రక్షణ లేదు.
- ❖ బ్యాడ్మింటన్‌లో రాణించనున్న మరో తెలుగుతేజం.
- ❖ విజయవాడకు పొంచివున్న జలముప్పు.
- ❖ తెల్లనివి అన్ని పాలు కావు – కల్తీ పాలు ప్రజలపాలిట పెనుశాపం.
- ❖ వీధిపోరాటాలు ముమ్మరం అవుతాయి (ఆంధ్రప్రదేశ్).
- ❖ సంతోషం జనులకు దూరం కానుంది, దుఃఖం జనులకు సన్నిహితం కానుంది.
- ❖ ఈ సంవత్సరం విడాకుల సంఖ్య, కిడ్నాప్‌ల సంఖ్య, ఆత్మహత్యల సంఖ్య, ప్రకృతి బీభత్సాల సంఖ్య, నీటి ప్రమాదంలో చనిపోయే వారి సంఖ్య, డ్రంక్&డ్రైవ్‌లో మరణించే వారి సంఖ్య ఎక్కువవుతుంది.
- ❖ సనాతన వైదికధర్మాలను హిందూధర్మాన్ని అనుసరిస్తున్న వారికి గడ్డుకాలం.
- ❖ హిందూదేశంగా ప్రఖ్యాతిగాంచిన నేపాల్‌లో హిందువులకు రక్షణ కరువు.
- ❖ మద్యం కోసం రక్త వ్యాపారం ఎక్కువవుతుంది (రక్తం అమ్ముకునే వ్యాపారం).
- ❖ క్రికెట్‌లో ఆస్ట్రేలియాకు చేదు అనుభవాలు.
- ❖ ఈ సంవత్సరం ఏసిబికి మైండ్ దిమ్మతిరిగే అవినీతి తిమింగలాలు కనిపిస్తాయి.
- ❖ దేవాదాయ ధర్మాదాయశాఖ ప్రతిష్ఠ పూర్తిగా దిగజారుతుంది.
- ❖ చర్మవ్యాధులు, మధుమేహం, ఊబకాయం, మానసికవ్యాధులు, కంటిరోగాలు, శ్వాసకోస వ్యాధులు అధికమవుతాయి.
- ❖ ఎ) భారతదేశంలో విషాద దినాలు. బి) పట్టపగలే దొంగల స్వైరవిహారం.
- ❖ మనీలాకు ప్రతికూల కాలం. చట్టసభలకు, న్యాయవ్యవస్థకు మధ్య విభేదాలు.
- ❖ ఎ) పసుపు ఉత్పత్తి బాగా పెరుగుతుంది. బి) ఆత్మహత్యలు, నిష్కారణ హత్యలు పెరుగుతాయి.
- ❖ పిల్లల మాట తల్లిదండ్రులకు శిరోధార్యం, క్షేమదాయకం.
- ❖ ఎ) రియల్ ఎస్టేట్ వ్యాపారానికి గడ్డుకాలం. బి) ప్రింటింగ్ కుంభకోణాలు బయటపడతాయి.
- ❖ ఎండాకాలం చండప్రచండంగా ఉంటుంది. సూర్యప్రతాపానికి హద్దులు ఉండవు.

- ❖ ఎ) కోల్‌కత్తాలో ప్రకృతి బీభత్సం. బి) ఉగ్రవాదుల మూలాలు (మూలం) జంటనగరాలే.
- ❖ డబ్బింగ్ సీరియల్స్‌కు జనాదరణ. తెలుగు సీరియల్స్‌కు గడ్డుకాలం.
- ❖ ఎ) కల్తీకి కాదేదీ అనర్హం. బి) న్యాయానికి గడ్డుకాలం దాపురించింది.
- ❖ సైబర్ నేరాలు, సోషల్ మీడియాలో కామెంట్స్ ప్రధాన ప్రస్తావన అంశాలు అవుతాయి.
- ❖ తెలుగు చలనచిత్రపరిశ్రమకు గడ్డురోజులు, రకరకాల సమస్యలు.
- ❖ దేశ ఆర్థికపరిస్థితి దివాలా.
- ❖ ప్రభుత్వరంగ బ్యాంకులు దివాలా బాటలోనే ఉంటాయి.
- ❖ ఆర్థికసమస్యలకు సంబంధించి అంతర్గత విషయాలు ప్రజలకు తెలియకుండా మభ్యపెడతారు.
- ❖ ఇన్‌ఫోసిస్ బలం పుంజుకుంటుంది.
- ❖ టాటా మోటార్స్‌కి మంచి కాలం వస్తుంది.
- ❖ నినాదాల్లోనే అభివృద్ధి.
- ❖ రిలయన్స్ మధ్యస్థంగా ఉంటుంది. ఉనికికి ముప్పు లేదు.
- ❖ కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య గ్రహగతులు బాగా లేవు.
- ❖ ఆటోమొబైల్, అనుబంధరంగాలు అభివృద్ధిలో ఉంటాయి.
- ❖ ఫార్మారంగం మరియు అనుబంధ రసాయన పదార్థాల కంపెనీలు బాగుంటాయి.
- ❖ వేరుశనగ అధికధర కలిగి ఉంటుంది.
- ❖ గోధుమలు, పసుపు, మిరియాలు, జీలకర్ర, తృణధాన్యాలు ధర కలిగి ఉంటాయి.
- ❖ నెలలు నిండకముందే పుట్టే బిడ్డల సంఖ్య అధికమవుతుంది.
- ❖ అల్యూమినియం, కాపర్, నికెల్, లెడ్, ఇనుము, గోల్డ్, సిల్వర్, క్రూడ్ ఆయిల్, గ్యాస్ ధర కలిగి ఉంటాయి.
- ❖ ఉత్తరప్రదేశ్‌లో శాంతిభద్రతలు అదుపు తప్పుతాయి, పరిపాలనపై విమర్శలు.
- ❖ పట్టణ ప్రాంతాలలో విపరీతమైన కుంభవృష్టి.
- ❖ భారత సైన్యానికి చేతినిండా పని (గ్రహగతులు సూచిస్తున్నాయి.)
- ❖ జి.ఎస్.టి. వల్ల చేదు అనుభవాలు.
- ❖ బ్యాంక్ వ్యవహారాలలో కస్టమర్లకు ఇబ్బందులు.
- ❖ ప్రతి వ్యాపారం కూడా ఎంతో కొంత అసంతృప్తితోటే నడుస్తుంది.
- ❖ తెలుగు సినీపరిశ్రమకు గడ్డుకాలం, చిన్న సినిమాలకు ఆదరణ ఉన్నా దానివల్ల పెద్దగా ప్రయోజనం ఉండదు.
- ❖ మొత్తమ్మీద చిన్న బడ్జెట్ సినిమాలకు అనుగుణంగా ఉంది.
- ❖ సినీ పరిశ్రమలో కూడా కొందరి నిర్యాణం విషాదంగా మారుతుంది.
- ❖ మెట్రో రైలు ప్రయాణం ప్రమాదమే.
- ❖ అర్జున్ టెండుల్కర్ బాగా రాణిస్తాడు.
- ❖ అమెరికాలో తీవ్ర ప్రకృతి బీభత్సాలు, జల బీభత్సాలు యథాతథం.

- ❖ భూముల కుంభకోణాలు సంచలనం.
- ❖ 58 డిగ్రీలతో వణికిపోనున్న భూమాత. (ఎండ తీవ్రత)
- ❖ హెలికాప్టర్ ప్రమాదాలు అధికం, ప్రముఖుల దుర్మరణం.
- ❖ దేశంలో హై అలర్ట్, ప్రకృతి బీభత్సాలు.
- ❖ సామాన్యుడికి – తిండి – వైద్యం – విద్య – అందని ద్రాక్షపళ్ళు.
- ❖ మత్తుకు బానిసై ఏ పనికైనా సిద్ధపడతారు (యువత).
- ❖ దేవాలయాల్లో అధర్మ సంఘటనలు – అవినీతి పనులు (కలికాలం).
- ❖ దొంగస్వామీజీల అరాచకాలు అధికమవుతాయి. కొంతమంది ఈ సంవత్సరం కూడా పట్టుబడతారు.
- ❖ ఆస్ట్రేలియాకు ఆర్థిక సంక్షోభం, విదేశీ వ్యాపారాల వలన నష్టం, కరువు పరిస్థితులు, చొరబాటుదారుల ప్రవేశం, ప్రకృతి వైపరీత్యాలు.
- ❖ ఎ) జర్మనీదేశ గ్రహస్థితి బాగాలేదు. బి) జపాన్ పరిస్థితి ఫరవాలేదు.
- ❖ ఈజిప్ట్ పరిస్థితి బాగాలేదు. గ్రహగతులు పూర్తిగా వ్యతిరేకంగా ఉన్నాయి. దుస్సంఘటనలు సంప్రాప్తిస్తాయి.
- ❖ హవాయి దీవుల్లో బద్దలుకానున్న అగ్నిపర్వతం.
- ❖ ఆంధ్రప్రదేశ్ (సీమాంధ్ర)లో నూతన రాజకీయపార్టీ ఆవిర్భావం. రాజకీయ సమీకరణాలు మారుతాయి.
- ❖ పశ్చిమ బెంగాల్, బంగ్లాదేశ్‌లకు పొంచివున్న జలబీభత్సకాండ.
- ❖ నకిలీ రాళ్ళు – వజ్రాలు అమ్మేవాళ్ళు అధికం – ప్రజలు వీళ్ళనే నమ్ముతారు.
- ❖ థాయ్‌లాండ్, ఇండోనేషియా – సుమత్రా దీవులకు, ఫిలిప్పీన్స్ దీవులకు, ప్రకృతి వైపరీత్యాలు.
- ❖ సరిహద్దుల్లో యుద్ధ వాతావరణం పోయి యుద్ధమే సంభవిస్తుంది.
- ❖ శ్రీలంకతో చైనా చెలిమి, భవిష్యత్తులో భారత్‌కు సంకట కాలం.
- ❖ బయట ప్రపంచానికి తెలియకుండా విష సంస్కృతితో కూడిన సంపన్న సామ్రాజ్యం క్రమంగా విస్తరిస్తుంది.
- ❖ శత్రుదేశాలు పన్నిన ఈ వ్యూహం దేశంపాలిట పెనుసమస్యగా మారుతుంది. (డ్రగ్స్)
- ❖ కోడిగుడ్ల ధర పెరిగినా వ్యాపారస్తులకు లాభం రాదు.
- ❖ పశుధాన ఖరీదు విపరీతంగా పెరుగుతుంది.
- ❖ వాతావరణ వివరాలు – అంచనాలు – వాతావరణ కేంద్రాల పరువు తీస్తాయి.
- ❖ కోడిపందాలు ఆడినవాళ్ళకు కోడి ఈకలు, పట్టుకున్న పోలీసులకు నోట్ల కట్టలు.
- ❖ గంజాయి సాగులో అత్యంత పురోగతి – వాడకంలోనూ అధిక పురోగతి.
- ❖ అపారమైన భూనిక్షిప్త సంపద ఆంధ్రప్రదేశ్‌కు దేశంలోనే అగ్రస్థానం. ఇది కుజ–రాహువుల శుభయోగం – శనిగ్రహం ప్రసాదించిన సంపద.
- ❖ రక్షణ లేని స్మశానాలు – భద్రత లేని పిశాచాలు. (ఆంధ్రప్రదేశ్ రియల్ ఎస్టేట్ లీలలు)

- ❖ బియ్యం ధర, అపరాల ధర పెరుగుతుంది.
- ❖ దోపిడీలో కార్పొరేట్ కాలేజీలకు ఏదీ సాటిరాదు – అంగట్లో సరుకు – విద్య.
- ❖ ఎ) కల్తీకి కాదేది అనర్హం. బి) పది పైసల మాత్రకు పదిరూపాయల దోపిడి.
- ❖ వైద్యో నారాయణో హరి.
- ❖ ఆంధ్రప్రదేశ్, ఒడిశా, తమిళనాడులకు ప్రకృతి కన్నెర్ర వల్ల నష్టం.
- ❖ సిరియాను ఏమీ చేయలేని అమెరికా.
- ❖ సిరియాలో పరిస్థితులు గతం లాగానే ఉంటాయి.
- ❖ బ్రిటన్ ఆర్థికస్థితి దెబ్బ తింటుంది.
- ❖ వివాదాలు, తగాదాలు – ప్రాంతీయ విద్వేషాలు – రౌడీయిజం – భౌతిక దాడులు ఇదే తెలుగువారి భవిష్యత్తు.
- ❖ కరెంట్ చార్జీల మోత, కూరగాయల ధర మరింత పెనుభారం.
- ❖ తెలుగు చిత్రపరిశ్రమలో వెల్లువెత్తనున్న చిన్నతరహా సినిమాలు.
- ❖ అవిభాజ్యం కానున్న ఉన్నత న్యాయస్థాన విభజన.
- ❖ ఆక్వారంగం బాగుంటుంది.
- ❖ ఎ) పాకిస్తాన్ రక్తసిక్తం. బి) హిమాలయ పర్వతాలకు ఈ సంవత్సరం కూడా ముప్పు పొంచి వుంది.
- ❖ ఆస్ట్రేలియా క్రికెట్ టీం జాతకం బాగుంది.
- ❖ ఎ) ఇసుక మాఫియా రెచ్చిపోతుంది.
  బి) పుణ్య నదులకు కానికాలం దాపురించింది.
- ❖ 90% సంతాన సాఫల్య కేంద్రాలు మోసానికి కేంద్రబిందువులు.
- ❖ ఎ) చైనా నీచమైన కుట్రలు మరిన్నీ బైటపడతాయి. బి) ఎయిర్ ఇండియా దివాలా.
- ❖ ఇసుక, ఇటుక వ్యాపారులకు బంగారు రోజులు.
- ❖ విడాకులు తీసుకునేవారి సంఖ్య అధికమవుతుంది.
- ❖ ప్రభుత్వ హాస్పిటల్స్‌కు పెద్ద రోగం పట్టింది – సామాన్యుడికి రోగం వస్తే చావడమే.
- ❖ భారత్‌కు ఆర్థిక అనారోగ్యం – పన్నులు ఎగవేతదారులు ఎక్కువవుతారు.
- ❖ పగబట్టిన ప్రకృతి మనుషుల పాలిట శాపం.
- ❖ ఇంత ఘోరమైన స్థితి మనతరం చూడలేదు. చేసిన పుణ్యాలు ఏమయ్యాయి? ఎక్కడికి పోయాయి ?
- ❖ కళాశాలలో, విశ్వవిద్యాలయాలలో కులసంఘాల జోరు.
- ❖ కోర్టుతీర్పులే ఊరట, ప్రభుత్వానికి ముక్కుతాడు.
- ❖ అధికారులపై రాజకీయనాయకుల దాడి. మానవహక్కుల ఉల్లంఘన.
- ❖ ఆంధ్రప్రదేశ్‌లో బోర్డు తిప్పేసిన ఫైనాన్స్ కంపెనీ. బాధితులకు ఊరట లభించదు.
- ❖ కరుడుగట్టిన తీవ్రవాదులు పట్టుబడతారు, ఓ అపశృతి తప్పుతుంది.
- ❖ మితిమీరిన ఆత్మవిశ్వాసం వల్ల టీం ఇండియాకు చేదు అనుభవాలు.

- ❖ హైదరాబాద్‌లో నూతన పెట్టుబడులు – నూతన కంపెనీలు వస్తాయి.
- ❖ ప్రజలలో మానసిక బలహీనతలు ఎక్కువవుతాయి. దీని ఫలితంగా ఆత్మహత్యలు అధికమయ్యే అవకాశం ఉంది.
- ❖ టూరిజం ఓ సాహసకృత్యం – మానసిక ఉల్లాసం కాదు.
- ❖ నాగపూర్, ముంబయి, పూణె నగరాలలో విధ్వంసం, జననష్టం.
- ❖ బ్యాంకులలో అతిపెద్ద కుంభకోణాలు బయటపడతాయి.
- ❖ విద్యారంగంలో అవకతవకలు బయటపడతాయి.
- ❖ ఆశలు పెట్టుకున్న భారీ సినిమా ఫ్లాప్.
- ❖ క్రీడాకారుల భద్రతకు – ముప్పు – ప్రభుత్వం గట్టి చర్యలు తీసుకోవాలి.
- ❖ ఢిల్లీలో భూకంపం.
- ❖ సాఫ్ట్‌వేర్ రంగానికి మంచిరోజులు.
- ❖ ఉత్తరకొరియాకు ప్రతికూల కాలం.
- ❖ రాహుల్‌గాంధి వినూత్న వైఖరి ప్రజాకర్షణకు దారితీస్తుంది.
- ❖ ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ వింత పోకడలు, విమర్శలు – ప్రశంసలు.
- ❖ మగపిల్లల పెళ్ళిళ్ళు చాలా కష్టం – సంబంధాలు కుదరవు (90%).
- ❖ విద్యార్థినీవిద్యార్థులారా దయచేసి ఈతలకు వెళ్ళకండి – విహారయాత్రలు వద్దు, గ్రహగతులు బాగాలేవు.
- ❖ పౌల్ట్రీ రంగానికి చేదు అనుభవాలు.
- ❖ ప్రత్తి, మిర్చి, పొగాకు, మామిడికాయలు పండించే రైతులకు అగ్నిపరీక్షాకాలం.
- ❖ పశుపక్షి సంతతికి కానికాలం దాపురించింది.
- ❖ యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి ఖ్యాతి అంతకంతకూ పెరుగుతుంది. స్వామి దీవెనలు ఇరు రాష్ట్రాల ప్రజలపై ఉంటాయి మరియు వేంకటేశ్వరుని ఆశీస్సులతో అమరావతి అభివృద్ధి చెందుతుంది.
- ❖ రహస్య కార్యకలాపాల వ్యాపారంలో బంగ్లాదేశ్ మయన్మార్ యువకులు.
- ❖ సింగపూర్, హాంకాంగ్, బ్యాంకాక్‌లలో పేలుళ్ళు, ప్రాణనష్టం.
- ❖ అండర్‌వరల్డ్ దాదాలకు ఈ సంవత్సరం కూడా చేటుకాలం.
- ❖ ఈ సంవత్సరం తగ్గనున్న ఆహారధాన్యాల సాగు.
- ❖ భాగ్యనగరంలో గన్‌కల్చర్ విస్తరిస్తుంది.
- ❖ వేలాదిగా తరలనున్న పశువులు, కబేళాలే ఆశ్రయాలు.
- ❖ బంగారాన్ని చులకన చేయకండి నెమ్మదించినా దాని పరుగు ముందుకే.
- ❖ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు రాజ్యాంగపరమైన చిక్కులు, సమస్యలు.
- ❖ శ్రీమతి సోనియాగాంధి ఆరోగ్యపరిస్థితి ఆందోళన కలిగిస్తుంది.
- ❖ ఉత్తరకొరియా, అమెరికా మధ్య నెలకొన్న వాతావరణం శృతిమించి రాగాన పడుతుంది. యుద్ధం సంభవించే అవకాశం ఉంది.
- ❖ ఆంధ్రప్రదేశ్ ఆర్థిక పరిస్థితి కట కట – తీవ్ర ఇబ్బంది.
- ❖ దొంగల సొమ్ము దొరల పాలు (అగ్రిగోల్డ్ ఆస్తులు)

❖ ప్రత్యేక ప్యాకేజీ ఏమీ లేదు – ప్రత్యేక మోసమే గతంలో చెప్పిన ఈ జోస్యంలో మార్పు లేదు.
❖ పంచదారకు పన్ను బాదుడు.
❖ యుజ్వేంద్ర చాహల్, కులదీప్ యాదవ్ అద్భుతంగా రాణిస్తారు.
❖ రైతులు పండించిన ఏ పంటకూ గిట్టుబాటు ధర రావు.
❖ బ్యాంకింగ్ వ్యవస్థ కుప్పకూలుతుందా? అనే భయం ఏర్పడుతుంది.
❖ చైనా డ్రాగన్, భారత్ ఎలిఫెంట్ల మధ్య నిత్యం హోరాహోరి.
❖ దేవాదాయ శాఖలో విచ్చలవిడి అవినీతి – పాపానికి పరాకాష్ఠ. 3 సంవత్సరాల క్రితమే ఈ విషయం చెప్పబడింది.
❖ వై.ఎస్.ఆర్.సి.పి.కి సువర్ణకాలం రానుంది.
❖ రాగులు, పెసళ్ళు, సజ్జలు, మినుములు, జొన్నలు, ఉలవలు, పసుపు పండించే రైతులకు గడ్డుకాలం.
❖ సెల్ఫీ పిచ్చి ముదిరితే అదే ఆఖరి ఫోటో.
❖ బ్యాంకింగ్ వ్యవస్థ చిన్నాభిన్నం.
❖ విరాట్ కోహ్లీ గొప్పగా రాణిస్తాడని గత సం॥ చెప్పిన జోస్యంలో మార్పులేదు.
❖ ఈ సంవత్సరం పేకాట, జూదం అధికమవుతాయి.
❖ టీమిండియా వరల్డ్ నెంబర్ వన్.
❖ వీడియోగేమ్స్ ప్రాణం తీస్తాయి – ఇదొక మానసిక రోగం – యువతీయువకులు ఈ విషయం గ్రహించాలి.
❖ నవగ్రహాల రాళ్ళు అమ్మేవారికి బంగారు రోజులు.
❖ పన్నులు ఎగవేతదారులు ఎక్కువవుతారు.
❖ నాగ్‌పూర్, ముంబాయి, పూనె నగరాలకు ప్రతికూల కాలం.
❖ భయంకరమైన సూర్యప్రతాపం – భరించలేని వేడి. ఇంతకు ముందు ఎన్నడూ చూడని ఎండాకాలం.
❖ అధికారులపై రాజకీయనాయకుల దాడి, మానవహక్కుల ఉల్లంఘన.

**www.mulugu.com చూడండి. ప్రతిరోజు ఉ॥ 8 గం॥లకు స్టార్ మా టీవీలో రాశిఫలాలు కార్యక్రమం తప్పక చూడండి, కొన్ని విలువైన విషయాలు తెలుస్తాయి.**

**ఏ వ్యక్తి జాతకం నందు ఆయుః ప్రమాణం పరిశీలించలేదు.**

**మీరు మరిన్ని జరగబోవు సంఘటనలు తెలుసుకోవాలంటే శుభతిథి పెద్ద పంచాంగము మరియు WWW. MULUGU.COM చూడండి.**